
అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
గురువారం 06, మార్చి 2025 | సంపుటి :02 | సంచిక :25 | పేజీలు :04


## కూలీలతో వెళ్తున్న ఆటో బోల్తా..

- ఒకరు మృతి.. ఐదుగురి పరిస్థితి విషమం
- ప్రమాదంలో 36 మందికి గాయాలు
- క్షతగాత్రులకు ఎంజీఎంలో చికిత్స..
- చెన్నారావుపేట మండలం కోనాపురంలో ఘటన

04



## జానారెడ్డికి కీలకపదవి!

- ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా నియామకం !
- మాజీ మంత్రితో సీఎం రేవంత్ భేటీకి కారణమిదే !
- ప్రభుత్వ వర్గాల్లో ఆసక్తికర చర్చ

04

## రూ.816 కోట్లతో శంకుస్థాపనలు

- ముఖ్యమంత్రి చేతుల మీదుగా అభివృద్ధి పనుల కార్యక్రమాలు
- సంబంధిత పనులను వేగవంతం చేయాలి
- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా
- సీఎం రేవంత్ రెడ్డి పర్యటనపై అధికారులతో సమీక్ష

04



## ప్రజల్లో ధైర్యం నింపాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

04




- ప్రసన్న హరికృష్ణ ఎవరిని దెబ్బకొట్టిండు ?
- బీఆర్ఎస్ నిర్ణయం ఏ పార్టీకి కలిసొచ్చింది ?
- సిట్టింగ్ సీటును కాంగ్రెస్ కోల్పోవడానికి కారణమేంటి?
- ఉత్తర తెలంగాణలో బీజేపీ పుంజుకుంటోందా..?
- ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై ప్రధాన పార్టీల్లో చర్చోపచర్చలు
- పొలిటికల్ సర్కిల్‌లోనూ హాట్ డిస్కషన్




# పోస్టుమార్టం

### అంజిరెడ్డి ఎట్లా గెలిచిండు ?


### నరేందర్‌రెడ్డి ఎందుకు ఓడాడు ?

04



అంజిరెడ్డి గెలుపు వెనక వ్యూహమేంటి ? నరేందర్‌రెడ్డి ఓటమికి కారణమేంటి ? ప్రసన్న హరికృష్ణ ఎవర్ని దెబ్బకొట్టిండు ? బీఆర్ఎస్ నిర్ణయం వల్ల ఏ పార్టీకి లాభం జరిగింది ? భవిష్యత్‌లో కారు పార్టీ పరిస్థితి ఏంటి ? ఏడాది కాలంలోనే అధికార పార్టీపై గ్రాడ్యుయేట్లు, టీచర్లకు ఎందుకంత కోపం పెరిగింది ? ఉత్తర తెలంగాణలో బీజేపీ పుంజుకుంటోందా ? ఇప్పుడిదే చర్చ సాధారణ ప్రజలతోపాటు రాజకీయ పార్టీల్లోనూ జోరుగా సాగుతోంది. తెలంగాణలోని రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఫలితాలపై కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లో పోస్టుమార్టం జరుగుతోంది. రెండు ఎమ్మెల్సీ సీట్లను బీజేపీ గెలుచుకోవడం, సిట్టింగ్ సీటును అధికార పార్టీ చేజార్చుకోవడం, గులాబీ జెండా కనుమరుగడంపై పొలిటికల్ సర్కిల్‌లోనూ హాట్ డిస్కషన్ నడుస్తోంది.

– అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి



## రేవంత్, కేసీఆర్‌ను కలిసిన శ్రీపాల్‌రెడ్డి

టీచర్ ఎమ్మెల్సీకి సీఎం, మాజీ సీఎం శుభాకాంక్షలు

04

# సబ్ ఇన్‌స్పెక్టర్‌పై వేటు

### జిల్లా ఎస్పీకి అటాచ్



విధుల నిర్వహణలో దుర్వినియోగానికి పాల్పడ్డారనే ఆరోపణలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్ స్పెక్టర్ సందీప్ పై వేటుపడినట్లు తెలిసింది. ఆయన్ను రేగొండ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్ స్పెక్టర్ విధుల నుంచి తప్పించి బుధవారం జిల్లా ఎస్పీకి అటాచ్ చేసినట్లు సమాచారం. ఎస్సై సందీప్ పై వచ్చిన ఆరోపణలపై తమకు అందిన నివేదిక మేరకు పోలీస్ ఉన్నతాధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. రేగొండ ఎస్సైని జిల్లా ఎస్పీకి అటాచ్ చేయడం స్థానికంగా చర్చనీయమైంది. – అక్షరదర్బార్, వరంగల్

## రేపు బీఆర్ఎస్ కీలక సమావేశం



- ముఖ్య నేతలతో అధినేత కేసీఆర్ భేటీ
- పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదుపై చర్చ
- ఎమ్మెల్సీ అభ్యర్థిని ఎంపిక చేసే ఛాన్స్ !


04

# రూ.816 కోట్లతో శంకుస్థాపనలు

- ముఖ్యమంత్రి చేతుల మీదుగా అభివృద్ధి పనుల కార్యక్రమాలు
- సంబంధిత పనులను వేగవంతం చేయాలి
- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా
- సీఎం రేవంత్ రెడ్డి పర్యటనపై అధికారులతో సమీక్ష



అక్షరదర్బార్, జనగామ: ఈ నెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ పర్యటనకు రానున్న నేపథ్యంలో చేపట్టాల్సిన పనులపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆర్డీఓలు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ.. దాదాపు రూ.816 కోట్లతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి వివిధ కార్యాలయాలు, అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని, అందుకు సంబంధించిన వాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందన్నారు. వంద పడకల ఆసుపత్రి, యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బంజారా భవన్, సమీకృత రెవెన్యూ డివిజన్ కార్యాలయ సముదాయం, విద్యుత్ సబ్ స్టేషన్, ఏడు మండలాల వారీగా ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల్లో ఇందిరమ్మ ఇళ్లు, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా మంజూరైన రోడ్లకు, చిల్పూర్, వేలేరు మండలాల్లో ఎంపీడీఓ కార్యాలయలకు శంకుస్థాపనలు చేయనున్నారని, ఇందుకు గాను ప్రణాళికాబద్ధంగా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. మహిళా సాధికారత దిశగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు సౌర విద్యుత్ ప్లాంట్, పెట్రోల్ బంక్ లకు శంకుస్థాపనకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఆయా పనులను శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని వెల్లడించారు. తగు జాగ్రత్తలతో అన్ని ఏర్పాట్లను పక్కాగా నిర్వహించాలని, ఈ పర్యటనను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీఓలు గోపిరామ్, వెంకన్న, ఏసీపీ భీంశర్మ, డీఆర్డీఓ వసంత, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, డీపీఓ స్వరూప, హౌసింగ్ పీడీ మాత్రు నాయక్, విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ శాఖ అధికారులు, పోలీసు అధికారులు, తహసీల్దార్లు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జానారెడ్డికి కీలక పదవి !

- ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా నియామకం !
- మాజీ మంత్రితో సీఎం రేవంత్ భేటీకి కారణమిదే !
- ప్రభుత్వ వర్గాల్లో ఆసక్తికర చర్చ

అక్షరదర్బార్, హైదరాబాద్: కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డికి తెలంగాణ ప్రభుత్వంలో కీలక పదవి దక్కనున్నట్లు తెలుస్తోంది. జానారెడ్డి సుదీర్ఘ అనుభవాన్ని ఉపయోగించుకోవాలని రేవంత్ సర్కార్ నిర్ణయించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. జానారెడ్డి నివాసానికి వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. అర గంటపాటు ఇరువురు నేతలు భేటీ అయ్యారు. జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీపై ప్రభుత్వ వర్గాల్లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. జానారెడ్డిని ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా నియమిస్తారని టాక్ వినిపిస్తోంది. ప్రభుత్వం అడిగితే సలహాలు ఇస్తానని జానారెడ్డి బుధవారం మీడియాతో తెలిపారు. దీంతో వీరి భేటీపై అంతా ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. జానారెడ్డి వ్యాఖ్యల వల్లే.. ముఖ్య సలహాదారు పదవి ఆఫర్ చేయడానికి సీఎం వెళ్లారంటూ చర్చించుకుంటున్నారు. త్వరలోనే కేబినెట్ విస్తరణ ఉంటుందనే ఊహాగానాలతో వీరిద్దరి భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది.

## చర్లపల్లిలో గంజాయి పట్టివేత

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో పరకాల ఎస్ఐ రమేష్ పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానస్పద వ్యక్తులు తారసపడటంతో వారిని వెంబడించి తనిఖీలు చేయగా వారి వద్ద నుండి 2.840 కేజీ ల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సరుకు విలువ సుమారు రూ.1,42,000 ఉంటుందని అంచనా వేశారు. వారి వద్ద నుండి నెంబర్ లేని హోండా డియో స్కూటీ, ఒక సెల్ ఫోన్ ను స్వాధీనపరచుకోనైనది. నిందితులు పప్పుల్ బాలయ్య, ముదిగొండ ప్రశాంత్ లకు గుర్తించారు. మిగతా ఇద్దరు పారిపోయినట్లు తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై రమేష్ ,కానిస్టేబుల్స్ శ్రీనివాస్, దేవేందర్, రామకృష్ణ లను సీఐ క్రాంతి కుమార్ అభినందించారు.

## తాడిచెట్టు పైనుంచి జారిపడ్డ గీత కార్మికుడు

అక్షర దర్బార్, పరకాల : పరకాల నియోజవర్గం నడికూడ మండలం రాయపర్తి గ్రామానికి చెందిన మార్క సమ్మయ్య (48) వృత్తి రీత్యా గౌడ కులస్తుడు. రోజు మాదిరిగానే గురువారం సాయంత్రం తాడి చెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో ప్రమాదవాశత్తు మోకు జారడంతో కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. తోటి గౌడ సంఘం సభ్యులు రాయపర్తి, గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు మార్క తిరుపతి హుటాహుటిన క్షతగాత్రుడిని పరకాల ఆస్పత్రికి తరలించారు. తాటి చెట్టు పైనుండి పడి తీవ్ర గాయాల పాలైన మార్క సమ్మయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు కోరారు.

## ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు

### పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన డీఈసీ మెంబర్ విజయదేవి

అక్షర దర్బార్, మల్హర్ : మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తొలిసారిగా ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వం ఇంటర్మీడియట్ సెంటర్ ఏర్పాటు చేసింది. అయితే గురువారం ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. పరీక్ష కేంద్రానికి వంద మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ విధించారు. పరీక్ష ప్రదేశంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాన్ని డీఈసి మెంబర్ విజయదేవి పరిశీలించారు. ద్వితీయ సంవత్సరంలో 134 మంది విద్యార్థులకు 133 మంది హాజరై ఒక్కరూ గైర్హాజరయ్యారు.






## మాజీ మంత్రి హరీశ్ రావు ను కలిసిన నవీన్ రావు

అక్షర దర్బార్, మరిపెడ : మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ను గురువారం జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు కలిశారు. ఈ సందర్భంగా జిల్లా రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రానున్నది కేసీఆర్ నాయకత్వంలోని బీ ఆర్ ఎస్ ప్రభుత్వమే నని హరీష్ రావు ఈ సందర్భంగా తెలిపారు. పార్టీ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వము ఇచ్చిన హామీల అమలుకు ఎక్కడిక్కడే నీలదీయాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదన్నారు. ప్రజల పక్షాన నిత్యం అందుబాటులో ఉండి పార్టీ శ్రేణులు పని చేయాలన్నారు. ఆయన వెంట రామడుగు అచ్యుత రావు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అద్యక్షులు డీ ఎస్ రవి చంద్ర, నియోజక వర్గ పార్టీ శ్రేణులు తదితరులున్నారు.

# త్వరితగతిన పూర్తి చేయండి

- కాకతీయ మ్యూజికల్ గార్డెన్ పునరుద్ధరణ పనులపై కుడా వైస్ చైర్మన్, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ
- క్షేత్రస్థాయిలో కాకతీయ మ్యూజికల్ గార్డెన్ పనుల పరిశీలన



**అక్షరదర్బార్, వరంగల్:** కుడా ఆధ్వర్యంలో వరంగల్ లో కొనసాగుతున్న కాకతీయ మ్యూజికల్ గార్డెన్ పునరుద్ధరణ పనులను త్వరితంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కుడా వైస్ చైర్మన్, జీడబ్ల్యుఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె కాకతీయ మ్యూజికల్ గార్డెన్ అభివృద్ధి పనుల పురోగతిని అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొనసాగుతున్న ఫౌంటెన్ పనులను పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేసి త్వరితంగా గ్రీనరీ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా భద్రకాళి చెరువులో తీస్తున్న పూడికతీతను పరిశీలించి కుడా ఆధ్వర్యంలో మూడు లక్షల క్యూబిక్ మీటర్ల పూడికతీత లక్ష్యం కాగా ఇప్పటివరకు 50 వేల క్యూబిక్ మీటర్లు డిసిల్టేషన్ చేయడం జరిగిందని, వేగవంతంగా లక్ష్యాన్ని సాధించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఖిలా వరంగల్ లోని ఏకాశిల పార్కును కమిషనర్ సందర్శించి నగర ప్రజల సౌకర్యార్థం పార్కును మరింత అభివృద్ధి చేసి సౌకర్యాలు కల్పించుటకు గాను టాయిలెట్లు, కిచెన్, డైనింగ్ హాల్, ఓపెన్ థియేటర్, కాటేజీలతో పాటు చెరువు చుట్టూ బండ్ ను అభివృద్ధి చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కోరారు. కమిషనర్ వెంట కుడా ప్రాజెక్టు అధికారి అజిత్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భీమ్ రావు తదితరులు ఉన్నారు.



# ధాన్యం కొనుగోలుకు రెడీ కండి

- అదనపు కలెక్టర్ అశోక్ కుమార్
- యాసంగి ధాన్యం కొనుగోలు కమిటీ సమావేశం

**అక్షరదర్బార్, భూపాలపల్లి:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో గురువారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అధ్యక్షతన యాసంగి (రబీ) 2024-25 కాలానికి ధాన్యం కొనుగోలు కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ, పౌర సరఫరాల సంస్థ డీఎం, డీఆర్డీఓ, సహకార, మార్కెటింగ్, వ్యవసాయ, తూనికలు కొలతల శాఖ అధికారులు పాల్గొన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ, పంట కోత, గన్నీలు, పరికరాల లభ్యత, టార్పాలిన్లు, కేలిబర్స్, పాడి క్లీనర్లు సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ ఈ సమావేశంలో అధికారులకు సూచించారు. రవాణా సౌకర్యాలు వంటి కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పని చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థంగా నిర్వహించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో పరికరాల లభ్యత, రవాణా సదుపాయాల ఏర్పాటు, అకాల వర్షాలతో ధాన్యం తడిసి పోకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు గిట్టుబాటు ధర అందించే విధానాలు, పంట కోత అనంతరం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసే చర్యలపై సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డీఎం రాములు, డీఆర్డీఓ నరేష్, డీసీఓ వాలియానాయక్, తూనికలు కొలతల అధికారి శ్రీలత, వ్యవసాయ, రవాణా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ముసాయిదా బిల్లుకు ఆమోదం

### రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం

**అక్షరదర్బార్, హైదరాబాద్:** సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ భేటీలో ఎస్సీ కులాల వర్గీకరణ ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. న్యాయపరమైన చిక్కులు లేకుండా తుది మెరుగులు దిద్దాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. గురువారం మధ్యాహ్నం సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రివర్గం సమావేశమైంది. బడ్జెట్ సమావేశాల నిర్వహణ, ఆ సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై చర్చించి ప్రవేశపెట్టాల్సిన బిల్లులపై ఈ భేటీలో చర్చించి ఆమోదం తెలపనున్నట్లు సమాచారం. యాదగిరిగుట్ట దేవస్థాన బోర్డుకు సంబంధించి ఎండోమెంట్ సవరణ బిల్లును కూడా కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.



# నగరంలోని ఆస్పత్రుల్లో తనిఖీలు

**అక్షరదర్బార్, హనుమకొండ:** పీసీ అండ్ పీఎన్డీటీ, ఎంటీపీ యాక్ట్ ప్రకారం కుటుంబ సంక్షేమ శాఖ రాష్ట్ర ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుమిత్ర నాయక్ గురువారం వరంగల్ నగరంలోని పలు ఆసుపత్రుల్లో తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకొనున్నట్లు చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించిన వారి వివరాలను 104, 1098 లేదా డయల్ 100కి తెలియజేయాలని అన్నారు. మాత శిశు సంరక్షణ వరంగల్ అధికారి డాక్టర్ అర్చనతోపాటు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల్లో ధైర్యం నింపాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

అక్షరదర్బార్, వరంగల్: పోలీసులు సాయం చేస్తారనే ధైర్యాన్ని ప్రజలకు కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సిబ్బందికి సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెట్రోకార్, ఇంటర్ సెప్టార్‌కార్, హైవే పెట్రోలింగ్ విధులు పోలీస్ సిబ్బందితో కమిషనర్ గురువారం సమావేశాన్ని ఏర్పాటు చేసారు. సీపీ మాట్లాడుతూ ఫిర్యాదు వచ్చిన వెంటనే సిబ్బంది స్పందించి బాధితుడి వద్దకు చేరుకోని సమస్యను అడిగి తెలుసుకొని పరిష్కరిం చాలన్నారు. లేదా పోలీసు స్టేషన్ అధికారి దృష్టికి తీసుకెళ్ళడం చేయాలన్నారు. నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, ముఖ్యంగా రద్దీ ప్రాంతాల్లో పెట్రోలింగ్ అధికంగా చేయాలని, నేరం జరిగిన తరువాత పోలీసులు వెళ్ళేదాని కన్నా నేరం జరగకుండా చేయడం మంచిదన్నారు.

# రేవంత్, కేసీఆర్‌ను కలిసిన శ్రీపాల్‌రెడ్డి

### టీచర్ ఎమ్మెల్సీకి సీఎం, మాజీ సీఎం శుభాకాంక్షలు



**అక్షరదర్బార్, హైదరాబాద్:** నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇవాళ పీఆర్టీయూ నేతలతో కలిసి హైదరాబాద్‌లోని నివాసంలో పుష్పగుచ్ఛం అందజేశారు. ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా శ్రీపాల్‌రెడ్డిని రేవంత్‌రెడ్డి అభినందించారు. అదేవిధంగా ఎర్రవల్లి నివాసంలో మాజీ సీఎం కేసీఆర్‌ను శ్రీపాల్‌రెడ్డి కలిశారు. నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఎన్నికలు జరిగిన తీరు, తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు.

అక్షర దర్బార్
voice of the
తెలుగు దినపత్రిక

# పోస్టుమార్టం

* అంజిరెడ్డి ఎట్లా గెలించిండు ?
* నరేందర్‌రెడ్డి ఎందుకు ఓడాడు ?
* ప్రసన్న హరికృష్ణ ఎవరిని దెబ్బ కొట్టిండు ?
* బీఆర్ఎస్ నిర్ణయం ఏ పార్టీకి కలిసొచ్చింది ?
* సిట్టింగ్ సీటును కాంగ్రెస్ కోల్పోవడానికి కారణమేంటి?
* ఉత్తర తెలంగాణలో బీజేపీ పుంజుకుంటోందా..?
* ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై ప్రధాన పార్టీల్లో చర్చోపచర్చలు
* పొలిటికల్ సర్కిల్‌లోనూ హాట్ డిస్కషన్



అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: అంజిరెడ్డి గెలుపు వెనక వ్యూహమేంటి ? నరేందర్‌రెడ్డి ఓటమికి కారణమేంటి ? ప్రసన్న హరికృష్ణ ఎవర్ని దెబ్బకొట్టిండు ? బీఆర్ఎస్ నిర్ణయం వల్ల ఏ పార్టీకి లాభం జరిగింది ? భవిష్యత్‌లో కారు పార్టీ పరిస్థితి ఏంటి? ఏడాది కాలంలోనే అధికార పార్టీపై గ్రాడ్యుయేట్లు, టీచర్లకు ఎందుకంత కోపం పెరిగింది? ఉత్తర తెలంగాణలో బీజేపీ పుంజుకుంటోందా? ఇప్పుడిదే చర్చ సాధారణ ప్రజలతోపాటు రాజకీయ పార్టీల్లోనూ జోరుగా సాగుతోంది. తెలంగాణ లోని రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఫలితాలపై కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లో పోస్టుమార్టం జరుగుతోంది. రెండు ఎమ్మెల్సీ సీట్లను బీజేపీ గెలుచుకోవడం, సిట్టింగ్ సీటును అధికార పార్టీ చేజార్చుకోవడం, గులాబీ జెండా కనుమరుగడంపై పొలిటికల్ సర్కిల్‌లోనూ హాట్ డిస్కషన్ నడుస్తోంది.

**బీజేపీలో సమరోత్సాహం**

తెలంగాణ బీజేపీలో సమరోత్సాహం కనిపిస్తోంది. వరుసగా అన్ని ఎన్నికల్లోనూ సత్తా చాటుతున్న కమలం పార్టీ.. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నది. తాజాగా ఉత్తర తెలంగాణలో జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండింటిని గెలుచుకుని దూకుడు మరింత పెంచింది. కరీంనగర్–నిజామాబాద్–మెదక్–ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్క కొమరయ్య తొలి ప్రాధాన్యత ఓట్లతోనే విజయం సాధించారు. అలాగే.. ఉత్కంఠ భరితంగా సాగిన పట్టభద్రుల ఎన్నికలోనూ బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి సూపర్ విక్టరీ సాధించారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్‌ని మించి రిజల్ట్స్ రాబట్టడంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం తొణికిసలాడుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో తెలంగాణలో బీజేపీ పట్టు మరింతగా పెరిగింది. 6 లోక్‌సభ స్థానాలు, 42 అసెంబ్లీ నియోజకవర్గాలు, 13 జిల్లాలు, 217 మండలాల్లో కాషాయం హవా స్పష్టంగా కనిపించింది. అంతా కలిసికట్టుగా పనిచేస్తే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో సీఎం పీఠం కొట్టడం పెద్ద మేటర్ కాదనే చర్చ పార్టీలో అంతర్గతంగా మొదలైంది.

**అందుకే కాంగ్రెస్‌కు నష్టం !**

రెండు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్‌కు ఎదురు దెబ్బ తగిలింది. సిట్టింగ్ స్థానాన్ని కోల్పోవడం ఇబ్బందికరంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, ఉద్యోగాల భర్తీ వంటి అంశాలను పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు ఓటర్ల దగ్గరికి తీసుకెళ్లినా ఆకట్టుకోలేకపోయారు. అభ్యర్థి ఎంపికలో జాప్యం, చివరి క్షణంలో మరొకరికి టికెట్ ఇవ్వడం పార్టీకి నష్టం కలిగించింది. పోలింగ్‌కు ముందు రోజు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా వెళ్లి మూడు చోట్ల సభలు పెట్టినా ఫలితం దక్కలేదు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండడం కాంగ్రెస్, బీజేపీ మధ్య ద్విముఖ పోరు గురించే ఎక్కువగా చర్చ జరిగింది. కానీ, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ పోటీ కాంగ్రెస్‌ను దెబ్బతీసిందని పార్టీలో చర్చ జరుగుతోంది. చివరి క్షణంలో నరేందర్‌రెడ్డికి టికెట్ ఇవ్వడంతో హరికృష్ణ బీఎస్పీ నుంచి బరిలోకి దిగడం కాంగ్రెస్‌కు ప్రతికూలంగా మారిందని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ముఖ్యంగా ముందు నుంచి చెబుతున్నట్లే బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి మళ్లే అవకాశం ఉందని, దీన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ శ్రేణులపై ఉందని సీఎంతోపాటు మంత్రులు ప్రచారం చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని చర్చ జరుగుతోంది.

**గులాబీ జెండా కనుమరుగు..**

వరుస దెబ్బలతో గులాబీ లీడర్లు బెంబేలెత్తుతున్నారు. రానున్న ఎన్నికల్లో పోటీ బీజేపీ వర్సెస్ కాంగ్రెస్ అన్న అనుమానాలను శ్రేణులు వ్యక్తం చేస్తున్నాయి. తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన ఉత్తర తెలంగాణలోని ఐదు జిల్లాల్లో ఇవాళ కారు పార్టీ తడబడుతోంది. బీఆర్ఎస్ పార్టీకి ఒకప్పుడు కంచుకోటగా ఉన్న ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ వరంగల్, ఖమ్మ ం జిల్లాల పరిధిలో మొత్తం 54 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 35 సీట్లను సొంతం చేసుకుంది. బీఆర్ఎస్ 12, బీజేపీ 7 స్థానాల్లో విజయం సాధించింది. బీఆర్ఎస్ తరపున గెలిచిన నలుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ప్రస్తుతం ఆ పార్టీలో ఉన్న...

---

## కూలీలతో వెళ్తున్న ఆటో బోల్తా..

* ఒకరు మృతి.. ఐదుగురి పరిస్థితి విషమం
* ప్రమాదంలో 36 మందికి గాయాలు
* క్షతగాత్రులకు ఎంజీఎంలో చికిత్స..
* చెన్నారావుపేట మండలం కోనాపురంలో ఘటన

అక్షరదర్బార్, నర్సంపేట: కూలీలతో వెళ్తున్న ఆటో బోల్తాపడి ఒకరు మృతి చెందిన ఘటన వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం కోనాపురం శివారులో చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఐదుగురి పరిస్థితి విషమం కాగా, 36 మందికి గాయాలు అయ్యాయి. గాయపడ్డ వారిని నర్సంపేట జనరల్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. వీరంతా ఉప్పరపల్లి శివారు జీడిగట్టు తండాకు చెందిన వ్యవసాయ కూలీలు. బుధవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో తండా నుండి నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామంలో మిర్చి ఏరేందుకు ట్రాలీ ఆటోలో బయలుదేరారు. కోనాపురం శివారులో అతివేగంతో బోల్తా పడడంతో కూలీలంతా చెల్లాచెదురుగా పడిపోయారు. వీరిని 108 వాహనంలో నర్సంపేట జనరల్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే తండాకు చెందిన భుక్య సూక్య అనే వృద్దుడు మృతి చెందాడు. ఆసుపత్రి సూపరింటెండెంట్ కిషన్ మాట్లాడుతూ... ట్రాలీ ఆటో బోల్తా ఘటనలో తీవ్రంగా గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించామన్నారు. అందులో ఒక వృద్ధుడు మృతి చెందగా ఐదుగురు పరిస్థితి విషమంగా ఉందన్నారు. మిగతా 36 మందిలో 33 మందికి ఎముకలు విరిగాయి. వీరిందరికి ప్రాథమికంగా కట్లు కట్టి మెరుగైన వైద్యం కోసం తీవ్రంగా గాయపడ్డ ఐదుగురితో పాటు, 31 మందిని ఎంజీఎంకు తరలించామని తెలిపారు.



## రేపు బీఆర్ఎస్ కీలక సమావేశం

* ముఖ్య నేతలతో అధినేత కేసీఆర్ భేటీ
* పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదుపై చర్చ
* ఎమ్మెల్సీ అభ్యర్థిని ఎంపిక చేసే ఛాన్స్ !

అక్షరదర్బార్, హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రేపు కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌లో జరిగే ఈ సమావేశానికి పార్టీ ముఖ్య నేతలు హాజరుకానున్నారు. పార్టీ సంస్థాగత నిర్మా ణం, సభ్యత్వ నమోదుపై సమావేశంలో చర్చించనున్నారు. మరోవైపు పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలపై కూడా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించే అవకాశం ఉంది. అదేవిధంగా ఎమ్మెల్సీ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపైనా చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచే పార్టీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఏడాదిన్నర కాలంగా మూడుసార్లు మాత్రమే తెలంగాణ భవన్‌లో సమావేశాలు నిర్వహించారు. రెండు వారాల క్రితం జరిగిన సమావేశంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని కేసీఆర్ ప్రకటించారు. పార్టీ ఆవిర్భవించి 25 ఏళ్లు కావొస్తున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు ఏడాదంతా ఘనంగా జరిపేందుకు అధినేత సన్నాహాలు చేస్తున్నారు.

